١- بَابُ ذِكْرِ اللهِ عَزَّ وَجَلَّ وَالتَّقَرُّبِ إِلَيْهِ

## 1. అల్లాహ్(త) స్మరణ, ఆయన సాన్నిహిత్యం

అల్లాహ్ స్మరణ (అల్లాహ్ ను గుర్తుచేసుకోవటం) అంటే అల్లాహ్ (త) ను గుర్తుచేసుకుంటే ఏం లభిస్తుంది? ఎంత పుణ్యం లభిస్తుంది. అల్లాహ్ స్మరణ ఆరాధనలన్నిటి సారాంశ మన్న విషయం అందరికీ తెలిసిందే. నమా'జ్, రో'జహ్, 'హజ్జ్, 'జకాత్, తక్బీర్, త'హ్మీద్, త'హ్లీల్, ఖుర్ఆన్ పఠనం మొదలైన వన్నీ అల్లాహ్ స్మరణ భాగాలే. అన్నిటి ఉద్దేశ్యం అల్లాహ్ స్మరణే. దాసుడు ఎల్లప్పుడూ తన ప్రభువు, యజమాని స్మరణలో నిమగ్నమై ఉండాలి. ఎందుకంటే అతను పుట్టించబడిందీ అందుకే. అల్లాహ్ ఆదేశం: "మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది, కేవలం వారు నన్ను ఆరాధించటానికే!" (అజ్జా'రియాత్, **51:56**)

ఒకవేళ దాసుడు ఈ ఆరాధననూ, అల్లాహ్ స్మరణనూ నిర్వర్తిస్తూ ఉంటే అల్లాహ్ (త)కూడా అతన్ని మరచిపోడు. ఎందుకంటే అల్లాహ్ (త) స్వయంగా ఇలా ఆదేశిస్తున్నాడు, "కావున మీరు నన్నేస్మరించండి, నేను కూడా మిమ్మల్ని జ్ఞాపకం ఉంచుకుంటాను..." (అల్ బఖరహ్, **2:152**)

మరో ఆదేశం: "...మరియు మీరు సాఫల్యం పొందాలంటే అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తూ ఉండండి!" (అల్ జుము'అహ్, **62:10**)

అదేవిధంగా ఎల్లప్పుడూ అల్లాహ్ ధ్యానంలో అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉండేవారి కొరకు గొప్పగొప్ప గౌరవ స్థానాలు ఉన్నాయి.

"ఎవరైతే నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా, అన్ని వేళలా అల్లాహ్(త)ను స్మరిస్తారో, భూమ్యా కాశాల నిర్మాణాన్ని గురించి ఆలోచిస్తారో!... (ఆలి 'ఇమ్రాన్, **3:191**) అంటే ఎప్పుడూ దైవధ్యానం నుండి ఏమరుపాటుకు గురికారు.

మరో ఆదేశం: "మరియు నీవు నీ మనస్సులో వినయంతో, భయంతో మరియు ఎక్కువ శబ్దంతో గాక (తగ్గుస్వరంతో) ఉదయం మరియు సాయంత్రం నీ ప్రభువును స్మరించు. మరియు నిర్లక్ష్యం చేసే వారిలో చేరకు." (అల్ అ'అరాఫ్, **7:205**)

٢٢٥٩ - [ ٣٧ ] ( لم تتم دراسته ) (٦٩٧/٢)

وَعَنْ أَبِي سَعِيْدِ الْخُدْرِيِّ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "مَا مِنْ مُسْلِمٍ يَدْعُوْ بِدَعْوَةٍ لَيْسَ فِيْهَا إِثْمٌ وَلَا قَطِيْعَةُ رَحِمٍ إِلَّا أَعْطَاهُ اللهُ بِهَا إِحْدَى ثَلَاثٍ: إِمَّا أَنْ يُعَجِّلَ لَهُ دَعْوَتَهُ وَإِمَّا أَنْ يَدَّخِرَهَا لَهُ فِيْ الْآخِرَةِ وَإِمَّا أَنْ يَصْرِفَ عَنْهُ مِنَ السُّوْءِ مِثْلَهَا". قَالُوْا: إِذًا نُكْثِرُقَالَ: "اللهُ أَكْثَرُ". رَوَاهُ أَحْمَدُ.

2259. (37) [2/697-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఒక ముస్లిమ్ పాపకార్యానికి గానీ, బంధుత్వాన్ని త్రెంచటానికి గానీ కాకుండా దు'ఆ చేస్తే అల్లాహ్ (త) మూడు విషయాల్లో ఒకటి తప్పకుండా ఇస్తాడు. అతని దు'ఆను వెంటనే స్వీకరిస్తాడు. లేదా అతని దు'ఆను తీర్పు దినానికి మిగిల్చి ఉంచుతాడు. లేదా దాని ద్వారా దానికి సరిసమాన మైన ఆపదను తొలగిస్తాడు. అప్పుడు అనుచరులు, 'అప్పుడైతే మేము అత్యధికంగా లాభం పొందటానికి అత్యధికంగా దు'ఆ చేస్తాం,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'అల్లాహ్ (త) అత్యంత అనుగ్రహం గలవాడు' అని అన్నారు. (అ'హ్మద్)

٢٢٦٠ - [ ٣٨ ] ( لم تتم دراسته ) (٦٩٧/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "خَمْسُ دَعْوَاتٍ يُسْتَجَابُ لَهُنَّ: دَعْوَةُ الْمَظْلُوْمِ حَتَّى يَنْتَصِرَ وَدَعْوَةُ الْحَاجِّ حَتَّى يَصْدُرَ وَدَعْوَةُ الْمُجَاهِدِ حَتَّى يَقْعُدَ وَدَعْوَةُ الْمَرِيْضِ حَتَّى يَبْرَأَ وَدَعْوَةُ الْأَخِ لِأَخِيْهِ بِظَهْرِ الْغَيْبِ". ثُمَّ قَالَ: "وَأَسْرَعَ هَذِهِ الدَّعْوَاتِ إِجَابَةً دَعْوَةَ الْأَخِ لِأَخِيْهِ بِظَهْرِ الْغَيْبِ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ .

2260. (38) [2/697-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఐదు గురు వ్యక్తుల దు'ఆలు స్వీకరించబడతాయి: 1. బాధితుని దు'ఆ - అత్యాచారితో ప్రతీకారం తీర్చుకునేవరకు, 2. 'హాజీ దు'ఆ - హజ్ నుండి తిరిగి వచ్చే వరకు, 3. ముజాహిద్ దు'ఆ- జిహాద్ ముగిసేరకు, 4. వ్యాధి గ్రస్తుని దు'ఆ - ఆరోగ్యం పొందే వరకు, 5. ఒక ముస్లిమ్ పరోక్షంగా మరొక ముస్లిమ్ సోదరుని కొరకు చేసే దు'ఆ. ఆతరువాత ప్రవక్త(స) ఈ దు'ఆలన్నిటిలో ఒక ముస్లిమ్ మరోముస్లిమ్ కొరకు పరోక్షంగా చేసే దు'ఆయే అన్నిటికంటే ముందు స్వీకరించబడుతుంది. (బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

=====

మరో **ఆదేశం:** "...నిశ్చయంగా, నమా'జ్ అసహ్యాకర మైన పనుల నుండి మరియు అధర్మమైన పనుల నుండి నిషేధి స్తుంది. మరియు అల్లాహ్ ధ్యానమే (అన్నిటి కంటే) గొప్పది..." (అల్ 'అంకబూత్, **29:45**)

ప్రవక్త (స)ను, 'తీర్పుదినం నాడు అందరికంటే అత్యు న్నత స్థానంలో ఎవరుంటారు?' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స), 'అల్లాహ్(త)ను అత్యధి కంగా స్మరించే స్త్రీ పురుషులు,' అని సమాధానం ఇచ్చారు. ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త (స)ను, 'దైవమార్గంలో పోరాడిన వారి కంటేనా?' అని అడగ్గా ప్రవక్త (స), 'అవును, దైవమార్గంలో పోరాడి అమర గతిని పొందిన వారి కంటే అల్లాహ్ స్మరించే వారికి అత్యున్నత స్థానాలు లభిస్తాయి.' అని అన్నారు.

అల్లాహ్‌ను స్మరించని హృదయాలను షై'తాన్ తన అధీనం లోకి తీసుకుంటాడు. అందువల్లే, షై'తాన్ మానవుని హృదయంపై కూర్చుని ఉంటాడు. అతడు అల్లాహ్‌ను స్మరిస్తే వెనక్కి తగ్గుతాడు, ఏమరుపాటుకు గురైతే అనేక దురాలో చనలకు గురిచేస్తాడు. ఇలా అనడం ప్రతీతి, కనుక నిర్లక్ష్యంగా ఉన్న వారిలో అల్లాహ్ ను స్మరించేవాడు పిరికిపందల్లో పోరాట వీరుని వంటివాడు. (మువత్తా ఇమామ్ మాలిక్)

ప్రవక్త (స) ఉపదేశం: "కపటకారులు చూచి మీరు చూపు గోలుకు పాల్పడుతున్నారనేటంత అధికంగా మీరు అల్లాహ్ స్మరణ చేయండి. అంతకు మించి అనే వాళ్ళు మీ అల్లాహ్ స్మరణలో నిమగ్నత చూచి పిచ్చివారుగా, సంతులనం కోల్పోయిన వారుగా అనేటంత అధికంగా మీరు అల్లాహ్‌ను స్మరించండి." (ఇబ్నె హిబ్బాన్)

ప్రవక్త (స) ప్రవచనం, "సభ నుండి అల్లాహ్‌ను స్మరించకుండా లేచి వెళ్ళిపోయేవారు తీర్పుదినంనాడు విచారిస్తారు." ('హాకిమ్, అబూ దావూద్, తిర్మిజి')

మరో ఉపదేశం, "ఫజర్ నమా'జు చదివి సూర్యోదయం అయ్యేవరకు అల్లాహ్ ధ్యానం చేసేవారికి బనీ ఇస్రాయీ'ల్‌లోని నలుగురు బానిసలను విడుదల చేసినంత పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా 'అ'స్ర్ నమా'జు చదివి సూర్యాస్త మయం వరకు అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉంటే అతనికి కూడా నలుగురు బానిసలను విడుదల చేసినంత పుణ్యం లభిస్తుంది." (అబూ దావూద్)

య'హ్యా (అ) ప్రవచనం: " అల్లాహ్ స్మరణ చేసేవారు తమ్ము తాము సురక్షితమైన కోటలో భద్రపరచుకుంటారు. షై'తాన్ వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేయలేడు." (తిర్మిజి', ఇబ్నె హిబ్బాన్, అ'హ్మద్)

అల్లాహ్ స్మరణ ప్రాధాన్యత, ప్రత్యేకతల తర్వాత దాని ఔన్న త్యాన్ని గురించి కూడా తెలుసుకోవడం మంచిది. దీనివల్ల ప్రతివ్యక్తి అన్నిటికంటే గొప్ప స్థానాలను పొందటానికి ప్రయత్నిస్తాడు. అల్లాహ్ (త) ప్రతి ఒక్కరికీ దీన్ని అనుసరించే భాగ్యం ప్రసాదించుగాక. ఆమీన్!

అల్లాహ్ స్మరణలో నాలుగు తరగతులు ఉన్నాయి. 1. కేవలం నోటితో స్మరించటం, హృదయం మాత్రం ఏమరు పాటుకు గురై ఉంది. అయితే దీని ప్రభావం చాలా తక్కువ ఉంటుంది. అయితే వ్యర్థబాతాకానీల కంటే నయమే. 2. మనసులో స్మరించటంకాని అల్లాహ్ స్మరణ హృదయంలో స్థిరంగా నిలవదు. అతికష్టంగా స్మరణకు అంగీకరిస్తాడు. 3. అల్లాహ్ స్మరణ మనసులో చోటుచేసుకుంది. ఇతర విషయాల్లో మనసు స్పందించదు. 4. అల్లాహ్ స్మరణ చేస్తూ అల్లాహ్ ప్రేమ మనసులో చోటుచేసుకుంది అల్లాహ్ స్మరణలో హృద యంతో పాటు శరీర అవయవాలన్నీ అల్లాహ్ స్మరణలో నిమగ్న మయి పోతాయి. ఇది అల్లాహ్ స్మరణ చివరి తరగతి. ఇక్కడకు చేరిన తర్వాత హృదయం పరిశుభ్రమై సూర్యునిలా మెరుస్తుంది. "తన్ను తాను పరిశుద్ధపరచుకున్నవాడు సాఫల్యం పొందాతాడు."

అల్లాహ్ స్మరణ వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఇబ్ను ఖయ్యిమ్, "అల్‌వాబిలు అ'స్సయ్యిబ్"లో, 'గజాలీ, "ఇ'హ్యా ఉల్ 'ఉలూమ్"లో, అబ్దుస్సలాం బస్తవి, "ఇస్లామీ వ'జాయిఫ్"లలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ 'హదీసు'ల అనువాదం చూద్దాం.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٢٦١ - [ ١ ] ( صحيح ) (٦٩٨/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ وَأَبِيْ سَعِيْدٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَقْعُدُ قَوْمٌ يَذْكُرُوْنَ اللهَ إِلَّاحَفَّتْهُمُ الْمَلَائِكَةُ وَغَشِيَتْهُمُ الرَّحْمَةَ وَنَزَلَتْ عَلَيْهِمُ السَّكِيْنَةُ وَذَكَرَهُمُ اللهُ فِيْمَنْ عِنْدَهُ". رَوَاهُ مُسْلِمٌ.

2261. (1) [2/698-దృఢం]

అబూ హురైరహ్ (ర), అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఎవరైనా కొందరు వ్యక్తులు ఎక్కడైనా అల్లాహ్(త) ను స్మరించటానికి కూర్చుంటే దైవదూతలు వారిని చుట్టుముడతారు. వారిపై కారుణ్యం కమ్ము కుంటుంది. వారిపై శాంతి అవత రిస్తుంది. అల్లాహ్(త) తన దగ్గరున్నవారితో వీరిని గురించి ప్రస్తావిస్తాడు. (ముస్లిమ్)

٢٢٦٢ - [ ٢ ] ( صحيح ) (٦٩٨/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يسير فِيْ طَرِيْقِ مَكَّةَ فَمَرَّ عَلَى جَبَلٍ. يَقَالُ لَهُ: جُمْدَانُ. فَقَالَ: "سِيْرُوْا هَذَا جُمْدَانُ سَبَقَ الْمُفَرِّدُوْنَ". قَالُوْا: وَمَا الْمُفَرِّدُوْنَ؟ يَا رَسُوْلَ اللهِ قَالَ: "الذَّاكِرُوْنَ اللهَ كَثِيْرًا وَالذَّاكِرَاتُ". رَوَاهُ مُسْلِمٌ.

2262. (2) [2/698-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) మక్కహ్ ముకర్రమహ్ మార్గంలో ఒక కొండ ప్రాంతం గుండా పోతున్నారు. ఆ కొండ ప్రాంతాన్ని "జుమ్‌దాన్" అనే వారు. ప్రవక్త (స), 'మీరు పదండి ఇది *జుమ్‌దాన్* కొండ, *ముఫర్రి దూన్‌*లు చాలా మించిపోయారు,' అని అన్నారు. అది విని సహచరులు, '*ముఫర్రిదూన్* లు అంటే ఎవరు దైవప్రవక్తా!' అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త (స) అత్యధికంగా దైవాన్ని స్మరించే స్త్రీ పురుషులు అని చెప్పారు.[18] (ముస్లిమ్)

٢٢٦٣ - [ ٣ ] ( متفق عليه ) (٦٩٨/٢)

وَعَنْ أَبِيْ مُوْسَى قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَثَلُ الَّذِيْ يَذْكُرُ رَبَّهُ وَالَّذِيْ لَا يَذْكُرُ مَثَلُ الْحَيِّ وَالْمَيِّتِ".

2263. (3) [2/698-ఏకీభవితం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన ప్రభువు(త)ను స్మరించేవాడు సజీవంగా ఉన్నవాడితో సమానం, "తన ప్రభువును స్మరించనివాడు మృతునితో సమానం. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٢٦٤ - [ ٤ ] ( متفق عليه ) (٦٩٨/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَقُوْلُ اللهُ تَعَالَى: أَنَا عِنْدَ ظَنِّ عَبْدِيْ بِيْ وَأَنَا مَعَهُ إِذَا ذَكَرَنِيْ فَإِنْ ذَكَرَنِيْ فِيْ نَفْسِهِ ذَكَرْتُهُ فِيْ نَفْسِيْ وَإِنْ ذَكَرَنِيْ فِيْ مَلَأٍ ذَكَرْتُهُ فِي مَلَأٍ خَيْرٍ مِّنْهُمْ.

2264. (4) [2/698-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు, "నేను నా దాసుని ఆలోచనకు తగ్గట్టు ఉంటాను. అతను నన్ను గుర్తుచేసు కున్నప్పుడు నేనతనివెంట ఉంటాను. అతను నన్ను తన మనసులో గుర్తుచేసుకుంటే నేనతన్ని నా మనసులో గుర్తు చేసుకుంటాను. ఒకవేళ అతను ఏదైనా సమావేశంలో నన్ను గుర్తుచేసుకుంటే నేనుకూడా అతన్ని వారి కంటే శ్రేష్ఠమైన సమావేశంలో గుర్తుచేసుకుంటాను.[19] (బు'ఖారీ, ముస్లిమ్)

---

18) వివరణ-2262: జుమ్‌దాన్ అన్నది ఒక కొండ పేరు. అది మక్కహ్-మదీనహ్ త్రోవలో, మదీనహ్ నుండి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రవక్త (స) ఈ మార్గం గుండా వెళుతున్నారు. ఆ కొండను చూచి ప్రవక్త (స), 'మదీనహ్ కొండ జుమ్‌దాన్ వచ్చేసింది, మీ ఇళ్ళు దగ్గరికొచ్చాయి. తొందరగా పదండి మీ ఇళ్ళకు, తొందరగా చేరుకుందురుగాని. కాని మిమ్మల్ని ముఫర్రిదూన్ అధికమించారు. తమ గమ్య స్థానానికి చేరుకున్నారు,' అని అన్నారు. ప్రవక్త (స)ను, అనుచరులు, 'ముఫర్రిదూన్ అంటే ఎవరు,' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'అత్యధికంగా దైవాన్ని స్మరించే స్త్రీ పురుషులు,' అని అన్నారు. "ఫర్‌ద్" అల్లాహ్ పేర్లలో ఒక పేరు. ఎందుకంటే ఆయన ఒక్కడు, ఒంటరివాడు. ఆయనకు ఎవరూ జతగాడు గానీ, సాటిగానీ, ఆయనకు పోలినవారుగాని లేరు. అందువల్ల ఎల్లప్పుడూ దైవధ్యానంలో నిమగ్నమై ఉండే వారిని ముఫర్రిదూన్ అంటారు. అల్లాహ్(త) తప్ప వారికి మరో ఆలోచన, ధ్యాస ఉండదు.

19) వివరణ-2264: దీని అర్థం ఏమిటంటే, ఒకవేళ నా దాసుడు నా పట్ల క్షమాపణ కోసం ఆశతో ఉంటే, అతను ఆలోచించినట్లు నేను ప్రవర్తిస్తాను. అతన్ని క్షమించి వేస్తాను. అందువల్ల అల్లాహ్ (త) పట్ల ఎప్పుడూ సదా ఆలోచన కలిగి ఉండాలి. ఇటువంటి మంచి ఆలోచన మంచి పనుల వల్ల వస్తుంది. అల్లాహ్(త) కారుణ్యం పట్ల ఆశతో ఉండాలి, ఆయన శిక్షల పట్ల భయపడుతూ ఉండాలి. ఆయన కారుణ్యం పట్ల నిరాశగా ఉండ కూడదు. శిక్షల పట్ల నిర్భయంగా ఉండకూడదు. విశ్వాసంతో మరలటం, భయపడటం రెండూ అవసరం.

٢٢٦٥ - [ ٥ ] (صحيح ) (٦٩٩/٢)

وَعَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَقُوْلُ اللهُ تَعَالى: مَنْ جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ عَشْرُأَمْثَالِهَا وَأَزِيْدُ وَمَنْ جَاءَ بِالسَّيِّئَةِ فَجَزَاءُ سَيِّئَةٍ مِّثْلُهَا. أَوْأَغْفِرُ وَمَنْ تَقَرَّبَ مِنِّيْ شِبْرًا تَقَرَّبْتُ مِنْهُ ذِرَاعًا وَمَنْ تَقَرَّبَ مِنِّيْ ذِرَاعًا تَقَرَّبْتُ مِنْهُ بَاعًا وَمَنْ أَتَانِيْ يَمْشِيْ أَتَيْتُهُ هَرْوَلَةً وَمَنْ لَقِيَنِيْ بِقُرَابِ الْأَرْضِ خَطِيْئَةً لَا يُشْرِكُ بِيْ شَيْئًا لَقِيْتُهُ بِمِثْلِهَا مَغْفِرَةً". رَوَاهُ مُسْلِمٌ .

2265. (5) [2/699-దృఢం]

అబూజ'ర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "అల్లాహ్ ఆదేశం, 'ఎవరైనా ఒక పుణ్యం చేస్తే అతనికి ఒక పుణ్యానికి బదులు పది పుణ్యాలు లేదా అంతకంటే అధికంగా ప్రతిఫలం ప్రసాదిస్తాను. అదేవిధంగా ఎవరైనా ఒక పాపం చేస్తే ఆ ఒక పాపానికి తగినట్లే శిక్షిస్తాను లేదా క్షమించి వేస్తాను. ఎవరైనా ఒక జానెడు దూరం నా వైపు వస్తే, పుణ్యం చేసి నా సాన్నిహిత్యం కోరితే, నేను కారుణ్యంతో ఒక గజం ముందుకు వెళతాను. అదేవిధంగా సత్కార్యం చేసి ఒక గజం దూరం నా వైపు వస్తే, నేను రెండు గజాలు అతని వైపు ముందుకు సాగుతాను. నా వద్దకు మెల్లమెల్లగా నడిచి వచ్చిన వాడి వైపు నేను పరిగెత్తుకుంటూ అతని దగ్గరకు వస్తాను. అదే విధంగా ఎవరైనా భూమి నిండా పాపాలతో నన్ను కలిస్తే, నాకు ఇతరు లెవ్వరినీ సాటి కల్పించకుండా ఉంటే, నేను భూమినిండా క్షమాపణ తీసుకుని అతన్ని కలుస్తాను.' " [20] (ముస్లిమ్)

20) వివరణ-2265: ఇదంతా అల్లాహ్(త) అనుగ్రహమే. ఒక పుణ్యానికి బదులు పది పుణ్యాల ప్రతిఫలం లేదా అంతకంటే అధికంగా ప్రతిఫలం ప్రసాదిస్తాడు. చాలా చిన్న పుణ్యం చేసి అల్లాహ్(త) సాన్నిహిత్యం కోరితే, అల్లాహ్ (త) అతనికి చాలా దగ్గర అయిపోతాడు. ఏకదైవారాధకుడు, విధేయుడు ఎన్ని పాపాలు చేసి దైవంతో కలసినా, అల్లాహ్(త) అనంతమైన క్షమాపణ తీసుకొని అతన్ని కలుస్తాడు. ఈ 'హదీసు' ద్వారా ఏకత్వ ప్రాధాన్యత, ప్రాముఖ్యత తెలుస్తుంది. అల్లాహ్ (త) ఏకత్వం పట్ల సంతోషిస్తాడు. సాటి కల్పించటం పట్ల ఆగ్ర హిస్తాడు. అసహ్యించుకుంటాడు. బహుదైవా రాధకుడ్ని ఎన్నడూ క్షమించడు. పాపాలు చేసిన విశ్వాసిని క్షమించి వేస్తాడు. అల్లాహ్ (త) మనందరినీ ఏకత్వంపై, ప్రవక్త సాంప్ర దాయంపై నిలకడగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్!

٢٢٦٦ - [ ٦ ] ( صحيح ) (٦٩٩/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ تَعَالى قَالَ: مَنْ عَادَى لِيْ وَلِيًّا فَقَدْ آذَنْتُهُ بِالْحَرْبِ وَمَا تَقَرَّبَ إِلَيَّ عَبْدِيْ بِشَيْءٍ أَحَبَّ إِلَيَّ مِمَّا افْتَرَضْتُ عَلَيْهِ. وَمَا يَزَالُ عَبْدِيْ يَتَقَرَّبُ إِلَيَّ بِالنَّوَافِلِ حَتَّى أُحِبَّهُ فَإِذَا أَحْبَبْتُهُ كُنْتُ سَمعَهُ الَّذِيْ يَسْمَعُ بِهِ وَبَصَرَهُ الَّذِيْ يُبْصِرُبِهِ وَيَدَهُ الَّتِيْ يَبْطِشُ بِهَا وَرِجْلَهُ الَّتِيْ يَمْشِيْ بِهَا وَإِنْ سَأَلَنِيْ لَأُعْطِيَنَّهُ وَلَئِنْ اسْتَعَاذَنِيْ لَأُعِيْذَنَّهُ وَمَا تَرَدَّدْتُ عَنْ شَيْءٍ أَنَا فَاعِلُهُ تَرَدُّدِيْ عَنْ نَفْسِ الْمُؤْمِنِ يَكْرَهُ الْمَوْتَ وَأَنَا أَكْرَهُ مَسَاءَتَهُ وَلَا بُدَّ لَهُ مِنْهُ ". رَوَاهُ الْبُخَارِيُّ.

2266. (6) [2/699-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్ (త) ఆదేశం: "ఎవరైనా నా స్నేహితులతో, మిత్రులతో శత్రుత్వం వహించినా, వారిని హింసించినా, వారిని కష్టపెట్టినా, అలాంటి వాడిని, నేను వాడితో యుద్ధం చేస్తానని హెచ్చరిస్తాను. నా దాసుడు నేను అతనిపై విధించిన విధుల ద్వారా నా సాన్నిహిత్యం పొందగోరితే అది నాకు అన్నిటి కంటే చాలా ప్రియమైనది. నా దాసుడు అదనపు ఆరాధనల ద్వారా ఎల్లప్పుడూ నా సాన్నిహిత్యాన్ని పొందుతూ ఉంటాడు. చివరికి నేను అతన్ని నా ప్రియమిత్రునిగా చేసు కుంటాను. నేను అతన్ని నా మిత్రునిగా చేసుకుంటే, అతను వినే చెవుగా మారిపోతాను. అతను చూచే కన్ను అయి పోతాను, అతను పట్టుకునే చేయి అయిపోతాను. అతను నడిచే కాలు అపోతాను. ఒకవేళ అతడు ఏదైనా అడిగితే నేనతనికి ఇస్తాను. ఒకవేళ దేన్నుండైనా శరణు కోరితే, నేనతనికి అభయం ప్రసాదిస్తాను. ఇంకా నేను ఒక ముస్లిమ్ ప్రాణాలు తీయటంలో సంకోచించినంతగా మరే విషయం లోనూ సంకోచించను. అంటే విశ్వాసదాసుడు మరణించటం నాకు ఇష్టం లేదు. ఇంకా నేనతని ప్రాపంచిక ఆపదలకూ ఇష్ట పడను. అయితే చావు తప్పదు, మరో మార్గమూ లేదు."[21] (బు'ఖారీ)

21) వివరణ-2266: వలీ అంటే మిత్రుడు అని కూడా అర్థం ఉంది. అంటే ఏకదైవారాధకుడైన ముస్లిమ్ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స)కు విధేయత చూపేవాడు, ఎల్లప్పుడూ ఆరాధిస్తూ ఉండేవాడు, పాపాలన్నిటికీ దూరంగా ఉండేవాడు, అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను

٢٢٦٧ - [ ٧ ] ( متفق عليه ) (٢/٦٩٩)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ لِلّٰهِ مَلَائِكَةً يَّطُوْفُوْنَ فِيْ الطُّرُقِ يَلْتَمِسُوْنَ أَهْلَ الذِّكْرِ فَإِذَا وَجَدُوْا قَوْمًا يَّذْكُرُوْنَ اللهَ تَنَادَوْا: هَلُمَّوْا إِلَى حَاجَتِكُمْ" قَالَ: "فَيَحُفُّوْنَهُمْ بِأَجْنِحَتِهِمْ إِلَى السَّمَاءِ الدُّنْيَا" قَالَ: "فَيَسْأَلُهُمْ رَبُّهُمْ وَهُوَ أَعْلَمُ بِهِمْ:مَا يَقُوْلُ عِبَادِيْ؟" قَالَ: "يَقُوْلُوْنَ: يُسَبِّحُوْنَكَ وَيُكَبِّرُوْنَكَ وَيَحْمَدُوْنَكَ وَيُمَجِّدُوْنَكَ". قَالَ: "فَيَقُوْلُ: هَلْ رَأَوْنِيْ؟" قَالَ: "فَيَقُوْلُوْنَ: لَا وَاللهِ مَا رَأَوْكَ". قَالَ فَيَقُوْلُ: "كَيْفَ لَوْ رَأَوْنِيْ؟" قَالَ: "فَيَقُوْلُوْنَ: لَوْ رَأَوْكَ كَانُوْا أَشَدَّ لَكَ عِبَادَةً وَأَشَدَّ لَكَ تَمْجِيْدًا وَأَكْثَرَ لَكَ تَسْبِيْحًا". قَالَ: "فَيَقُوْلُ: فَمَا يَسْأَلُوْنَ؟" قَالُوْا: "يَسْأَلُوْنَكَ الْجَنَّةَ". قَالَ: "يَقُوْلُ: وَهَلْ رَأَوْهَا؟" قَالَ: "فَيَقُوْلُوْنَ: لَا وَاللهِ يَا رَب مَا رَأَوْهَا". قَالَ: "فَيَقُوْلُ: فَكَيْفَ لَوْ رَأَوْهَا؟" قَالَ: "يَقُوْلُوْنَ: لَوْ أَنَّهُمْ رَأَوْهَا كَانُوْا أَشَدَّ حِرْصًا وَأَشَدَّ لَهَا طَلَبًا وَأَعْظَمَ فِيْهَا رَغْبَةً. قَالَ: "فَمِمَّ يَتَعَوَّذُوْنَ؟" قَالَ: "يَقُوْلُوْنَ: مِنَ النَّارِ". قَالَ: "يَقُوْلُ: فَهَلْ رَأَوْهَا؟" قَالَ: يَقُوْلُوْنَ:"لَا وَاللهِ يَا رَبِّ مَا رَأَوْهَا". قَالَ: "يَقُوْلُ: فَكَيْفَ لَوْ رَأَوْهَا؟" قَالَ: "يَقُوْلُوْن لَوْ رَأَوْهَا كَانُوْا أَشَدَّ مِنْهَا فِرَارًا وَأَشَدَّ لَهَا مَخَافَةً". قَالَ: "فَيَقُوْلُ: فَأُشْهِدُكُمْ أَنِّيْ قَدْ غَفَرْتُ لَهُمْ". قَالَ: "يَقُوْلُ مَلَكٌ مِّنَ الْمَلَائِكَةِ: فِيْهِمْ فُلَانٌ لَيْسَ مِنْهُمْ إِنَّمَا جَاءَ لِحَاجَةٍ قَالَ: هُمُ الْجُلَسَاءُ لَا يَشْقَى جَلِيْسُهُمْ". رَوَاهُ الْبُخَارِيُّ.

وَفِيْ رِوَايَةِ مُسْلِمٍ قَالَ: "إِنَّ لِلّٰهِ مَلَائِكَةً سَيَّارَةً فَضْلًا يَّبْتَغُوْنَ مَجَالِسَ الذِّكْرِ فَإِذَا وَجَدُوْا مَجْلِسًا فِيْهِ ذِكْرٌ قَعَدُوْا مَعَهُمْ وَحَفَّ بَعْضُهُمْ بَعْضًا بِأَجْنِحَتِهِمْ حَتَّى يَمْلَأُوْا مَا بَيْنَهُمْ وَبَيْنَ السَّمَاءِ الدَّنْيَا فَإِذَا تَفَرَّقُوْا عَرَجُوْا وَصَعِدُوْا إِلَى السَّمَاءِ. قَالَ: فَيَسْأَلُهُمُ اللهُ وَهُوَ أَعْلَمُ : وهو أعلم بحالهم مِنْ أَيْنَ جِئْتُمْ؟ فَيَقُوْلُوْنَ: جِئْنَا مِنْ عِنْدَ عِبَادِكَ فِيْ الْأَرْضِ يُسَبِّحُوْنَكَ وَيُكَبِّرُوْنَكَ وَيُهَلِّلُوْنَكَ وَيُمَجِّدُوْنَكَ وَيَحْمَدُوْنَكَ وَيَسْأَلُوْنَكَ. قَالَ: وَمَاذَا يَسْأَلُوْنِّيْ؟ قَالُوْا: يَسْأَلُوْنَكَ جَنَّتَكَ. قَالَ: وَهَلْ رَأَوْا جَنَّتِيْ؟ قَالُوْا: لَا أَيْ رَبِّ. قَالَ: وَكَيْفَ لَوْ رَأَوْا جَنَّتِيْ؟ قَالُوْا: وَيَسْتَجِيْرُوْنَكَ. قَالَ: وَمِمَّا يَسْتَجِيْرُوْنِيْ؟ قَالُوْا: مِنْ نَّارِكَ. قَالَ: وَهَلْ رَأَوْا نَارِيْ؟ قَالُوْا: لَا. قَالَ: فَكَيْفَ لَوْ رَأَوْا نَارِيْ؟ قَالُوْا: يَسْتَغْفِرُوْنَكَ. قَالَ: "فَيَقُوْلُ: قَدْ غَفَرْتُ لَهُمْ

ప్రపంచంలోని వస్తువులన్నింటి కంటే అధికంగా ప్రేమించేవాడు అల్లాహ్‌కు ప్రీతిపాత్రుడు. అతన్నే వలీ అని కూడా అంటారు. ఇటువంటి వలీలను చాలా ప్రశంసించటం జరిగింది. అల్లాహ్ **ఆదేశం**: "వినండి, నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రియులైన వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా." (యూనుస్, **10:62**) అల్లాహ్(త) భక్తులను ప్రేమించటం విశ్వాసంలోని భాగమే. వారిని ప్రేమించేవాడు అల్లాహ్(త)ను ప్రేమిస్తాడు. వారిపట్ల శత్రుత్వం ఉన్నవాడు అల్లాహ్(త) పట్ల శత్రుత్వం ఉంచినట్లు. కనుకనే 'హదీసు'లో ఇలా ఉంది, "నా భక్తుల పట్ల శత్రుత్వం కలిగి ఉంటే నేను అతడ్ని నాతో యుద్ధానికి సిద్ధం కమ్మని హెచ్చరిస్తాను." అల్లాహ్ (త)తో ఎవరూ యుద్ధం చేయలేరు, ఎదురించలేరు. కనుక ఆయన అవిధేయతల పట్ల దూరంగా ఉండాలి. **ఖుర్ఆన్‌లో** ఇలా ఉంది: "ఒకవేళ వారు అవిధేయతలను విసర్జించకపోతే, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో యుద్ధం చేయటానికి సిద్ధపడాలి." (అల్ బఖరహ్, **2:279**). అల్లాహ్‌తోయుద్ధం చేసేవాడు ఎన్నడూ విజయం పొందలేడు.

(2) అల్లాహ్(త) సాన్నిహిత్యం పొందటానికి మంచి అవకాశం విధి ఆరాధనలు. నమా'జు, రో'జహ్, 'హజ్, 'జకాత్, మొదలైనవి. ఈ విధి ఆరాధనల వల్ల అల్లాహ్ (త) చాలా సంతోషిస్తాడు. ఇటువంటి వారిని తన సన్నిహితులుగా చేసుకుంటాడు. సాన్నిహిత్యం పొందిన తర్వాత అల్లాహ్(త) అతని ప్రతి పని సులభతరం చేస్తాడు. అతని ప్రతిపని దైవప్రీతికి అనుగుణంగా జరుగుతుంది. అతడు పాపాలు చేయడు. పాపాల ఉద్దేశ్యం కూడా అతనికి కలగదు. అల్లాహ్(త)కు ఇష్టమైన వాటినే వింటాడు, అల్లాహ్(త)కు ఇష్టమైన వాటినే కళ్ళతో చూస్తాడు. అల్లాహ్(త)కు ఇష్టమైన వాటినే చేస్తాడు. అల్లాహ్(త)కు ఇష్టమైన వాటినే అనుసరిస్తాడు. అల్లాహ్(త)కు ఇష్టమైన వైపే వెళతాడు. ఈవిధంగా దాసుడు దైవధ్యానంలో నిమగ్నుడయి ఉంటే అంతర్బాహ్య అవయవాలన్నీ దైవాదేశాలకు అనుగుణంగా మారిపోతాయి. కనుకనే ఈ 'హదీసు'లో నేను అతని ఫలానా అవయవంగా మారిపోతానని ఉంది. అంటే అతని కదలికలు, ఆలోచనలు, ప్రేరణలు, నమ్మకాలు అన్నీ దైవప్రీతికి అనుగుణంగా మారి పోతాయి. అల్లాహ్ (త) అతని సహాయ కుడిగా, సమర్థుడిగా మారిపోతాడు.

(3). అల్లాహ్ (త) సర్వాధికారి. తాను కోరింది చేస్తాడు. ఏ పనిని చేయటంలో అతనికి ఎటువంటి సంకోచం కలుగదు. అంటే నేను విశ్వాస భక్తునితో కలవాలని కోరుతున్నాను. ఈ కలయిక చావు లేకుండా సాధ్యంకాదు. విశ్వాసదాసుడు చావుకు ఇష్టపడడు. నేనతని ప్రాపంచిక ఆపదలను భరించలేను. అందువల్ల నేను వేచిఉండి, అతని దుస్థితిపై జాలిపడతాను.

فَأَعْطَيْتُهُمْ مَا سَأَلُوْا وَأَجَرْتُهُمْ مِمَّا اسْتَجَارُوْا". قَالَ: "يَقُوْلُوْنَ: رَبِّ فِيْهِمْ فُلَانٌ عَبْدٌ خَطَّاءٌ وَإِنَّمَا مَرَّ فَجَلَسَ مَعَهُمْ". قَالَ: "فَيَقُوْلُ وَلَهُ غَفَرْتُ هُمُ الْقَوْمُ لَا يَشْقَى بِهِمْ جَلِيْسُهُمْ".

2267. (7) [2/699-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, కొంత మంది దైవదూతలు రాత్రీ పగలు దైవస్మరణ చేసే వారిని వెతుక్కుంటూ మార్గాల్లో వీధుల్లో తిరుగుతూ ఉంటారు. ఎక్కడైనా, ఎవరైనా దేవున్ని స్మరిస్తూ వారికి కనిపిస్తే వారు తోటిదైవదూతల్నిపిలుస్తూ, "ఇలా రండి, మీరు వెతుకుతున్నవారు ఇక్కడ ఉన్నారు," అని అంటారు. అంతేకాదు, మొదటి ఆకాశం వరకు వారిని తమ రెక్కలతో కప్పివేస్తారు. వారు తిరిగి వెళ్ళిన తరువాత అల్లాహ్(త) వారిని, "నా దాసులు ఏమంటున్నారు?" అని అడుగుతాడు. వాస్తవానికి వారేమంటున్నారో ఆయనకు బాగా తెలుసు. దానికి సమాధానంగా దైవదూతలు, 'వారు నీ పవిత్రతను కొనియాడుతున్నారు. నీ గొప్పతనాన్ని చాటు తున్నారు. నిన్ను స్తుతిస్తున్నారు. నీ ఔన్నత్యాన్ని పొగుడుతున్నారు," అని చెబుతారు. "వారు నన్ను చూసారా?" అని అడుగుతాడు అల్లాహ్. దానికి దూతలు, "అల్లాహ్ సాక్షి! వారు నిన్ను చూడలేదు" అనిచెబుతారు. "ఒక వేళ వారు నన్ను చూస్తే అప్పు డెలా ఉంటుంది వారి పరిస్థితి?" అని అడుగుతాడు అల్లాహ్. "వారు గనుక నిన్ను చూస్తే మరింత అధి కంగా నిన్ను ఆరాధిస్తారు. నీఔన్నత్యాన్ని పొగుడు తారు. నీపరిశుద్ధతను కొని యాడుతారు," అని అంటారు దైవదూతలు. అల్లాహ్, "వారికి ఏం కావా లట?" అని అడుగుతాడు. "నువ్వు వారికి స్వర్గం ప్రసా దించాలట," అని చెబుతారు దైవదూతలు. "వారు స్వర్గాన్ని చూసారా?" అని అల్లాహ్ అడిగితే, "అల్లాహ్ సాక్షి! వారుచూడలేదు," అని చెబుతారు దైవదూతలు. అప్పుడు అల్లాహ్(త) మళ్ళీ అడుగుతాడు, "వారు గనుక స్వర్గాన్ని చూస్తే అప్పుడెలా ఉంటుంది వారిపరిస్థితి," అని. "ఓ అల్లాహ్! ఒక వేళ వారు గనుక స్వర్గాన్ని చూస్తే, దాన్ని పొందాలనే ఆశ, కోరిక శ్రద్ధా సక్తులు వీరిలో మరింత పెరిగి పోతాయి." అని చెబు తారు దైవదూతలు. "సరే, వారు దేన్నుండి శరణుకోరుతున్నారు," అని అల్లాహ్ అడుగుతాడు. "వారు నర కాగ్నినుండి శరణు కోరుతున్నారు," అని అంటారు దైవదూతలు. "అసలు వారు నరకాన్ని చూసారా?" అని అడుగుతాడు అల్లాహ్ మళ్ళీ, "లేదు, అల్లాహ్ సాక్షి! వారు దాన్ని చూడలేదు," అని చెబుతారు దైవ దూతలు. "ఒకవేళ చూస్తే అప్పుడెలా ఉంటుంది?" అని అడిగితే, దూతలు, "వారుగనుక దాన్ని చూస్తే దాని నుండి మరింత పారిపోతారు. దానికి ఇంకా భయపడ తారు," అని చెబుతారు. అప్పుడు అల్లాహ్, "నేను వారందరిని క్షమిస్తున్నాను. ఇందుకు మిమ్మల్ని సాక్షులుగా నిలబెడుతున్నాను," అంటాడు. దానికి దూతల్లోని ఒక దూత సందేహ పడుతూ, "ఓ అల్లాహ్! వారిలో ఒక వ్యక్తి మరోపని మీద వెళుతూ, వచ్చి కూర్చున్నాడు. వాస్తవంగా అతను ముందు నుండి వారితో పాటు లేడు," అని అంటాడు. ఆ మాటవిని అల్లాహ్ (త) ఇలా ప్రకటిస్తాడు. "అల్లాహ్ ను స్మరిస్తూ కూర్చున్నవారు ఎటువంటి వారంటే వారితో పాటు కూర్చున్నవారు కూడా ఆ శుభాలను పొందకుండా ఉండరు."[22] (బు'ఖారీ)

ముస్లిమ్ గ్రంథంలో అబూ హురైరహ్ (ర)చే ఉల్లేఖించ బడిన మరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రవచించారు, "అల్లాహ్ (త) నియమించిన మరికొందరు దైవదూతలు, దైవస్మరణ సభల కోసం తిరుగుతూ ఉంటారు. ఎక్కడయినా ప్రజలు దైవస్మరణలో నిమగ్నమై ఉన్న సభలలో కనిపిస్తే, వీరు కూడా వారితో పాటు కూర్చుంటారు. ఒకరి రెక్కల్ని మరొకరితో కలుపుకొని సభను పూర్తిగా కప్పు కుంటారు. ఆవిధంగా మొదటి ఆకాశం వరకు మధ్యలో ఉన్న స్థలం వారితోనే నిండిపోతుంది. ప్రజలు అక్కడి నుండి సెలవు తీసుకున్న తర్వాత దూతలు ఆకాశం వైపు ఎక్కివెళ్ళి పోతారు. అప్పుడు అల్లాహ్ (త) వారిని అడుగుతాడు, 'మీరు ఎక్కడి నుండి వస్తున్నారు?' అని. వాస్తవం ఏమిటంటే, వారు ఎక్కడి నుండి వస్తున్నారో ఆయనకు బాగా తెలుసు. ఆ

---

22) వివరణ-2267: ఈ 'హదీసు' ద్వారా దైవస్మరణ చేసే వారి, ఇటువంటి సభల, సమావేశాల ప్రాధాన్యత విశదమవుతుంది. ఇటువంటి వారితో పాటు కూర్చున్న పాపాత్ములు కూడా క్షమించబడతారు. ప్రవక్త (స)తో కలిసి, కూర్చునే, తోడుండే వారందరూ క్షమించబడ్డారు. అదేవిధంగా ప్రవక్త(స) అనుచరులవెంటకూర్చుని, తోడువుండే వారందరూ క్షమించబడతారు. వారితో సంబంధం ఉన్న వారు వారిలో ఒకరుగా పరిగణించ బడతారు.

ప్రశ్నకు దైవదూతలు, 'మేము భూమిపై ఉన్న నీ దాసుల దగ్గర నుండి వస్తున్నాం. వారు నీపవిత్రతను కొనియాడుతున్నారు. నీ గొప్పతనాన్ని చాటుతున్నారు. నీ ఏకత్వాన్ని కీర్తిస్తున్నారు. నిన్ను స్తుతిస్తున్నారు. నిన్ను అర్థిస్తున్నారు,' అని అంటారు. 'వారు నన్ను ఏమి అర్థిస్తున్నారు?' అని అడుగుతాడు అల్లాహ్. 'వారు నిన్ను నీ దగ్గరున్న స్వర్గం ఇవ్వమని అడుగు తున్నారు,' అని చెబుతారు దైవదూతలు. 'వారు నా స్వర్గం చూసారా?' అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు. 'లేదు, ప్రభూ! వారు చూడలేదు,' అని దైవదూతలు విన్నవించుకుంటారు. 'ఒకవేళ వారు దాన్ని చూస్తే ఏమనుకుంటారు?' అని అంటాడు, అల్లాహ్. దూతలు, అంటారు, 'వారు నీ శరణు కోరుతారు.' అల్లాహ్(త) అడుగుతాడు, 'వారు దేని నుంచి నా శరణు కోరుతున్నారు?' దానికి దైవదూతలు సమాధాన మిస్తూ, 'నీ అగ్నినుండి' అని విన్నవించు కుంటారు. 'వారు నా అగ్నిని చూసారా?' అని ప్రశ్నిస్తాడు అల్లాహ్. 'లేదు, చూడ లేదు,' అని సమాధానం ఇస్తారు దైవదూతలు. అల్లాహ్ మళ్ళీ, 'ఒకవేళ వారు నా అగ్నిని చూస్తే ఏమనుకుంటారు?' అని అంటాడు. దైవదూతలు, 'వారు నీ మన్నింపును కోరుతారు.' అని అంటారు. అప్పుడు అల్లాహ్(త) ఇలా ప్రకటిస్తాడు, 'నేను వారిని మన్నించాను. వారు అడిగినది ఇచ్చేసాను. వారు దేన్నుండి శరణు కోరుతున్నారో ఆ అభయం ఇచ్చాను.' అని అంటాడు. అది విని దూతలు, 'ఓ ప్రభూ! వారిలో ఒక పాపాత్ముడు కూడా ఉన్నాడు. నిజానికి అతను అటునుండి వెళుతూ అక్కడ కూర్చున్నాడు,' అని అంటారు. దానికి అల్లాహ్, 'నేను అతన్ని కూడా క్షమించాను. అక్కడ కూర్చున్నవారు ఎటువంటి వారంటే వారితో పాటు కూర్చున్న వారు కూడా శుభాలు పొందకుండా ఉండరు,' అని అంటాడు.

٢٢٦٨ - [ ٨ ] ( صحيح ) (٧٠١/٢)

وَعَنْ حَنْظَلَةَ بْنِ الرُّبَيِّعِ الْأُسَيْدِيِّ قَالَ: لَقِيَنِيْ أَبُوْ بَكْرٍ فَقَالَ: كَيْفَ أَنْتَ يَا حَنْظَلَةُ؟ قُلْتُ: نَافَقَ حَنْظَلَةُ قَالَ: سُبْحَانَ اللهِ مَا تَقُوْلُ؟ قُلْتُ: نَكُوْنُ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يُذَكِّرُنَا بِالنَّارِ وَالْجَنَّةِ كَأَنَّا رَأْيَ عَيْنٍ فَإِذَا خَرَجْنَا مِنْ عِنْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم عَافَسْنَا الْأَزْوَاجَ وَالْأَوْلَادَ وَالضَّيْعَاتِ نَسِيْنًا كَثِيْرًا. قَالَ أَبُوْ بَكْرٍ: فَوَ اللهِ إِنَّا لَنَلْقَى مِثْلَ هَذَا فَانْطَلَقْتُ أَنَا وَأَبُوْ بَكْرٍ حَتَّى دَخَلْنَا عَلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقُلْتُ: نَافَقَ حَنْظَلَةُ يَا رَسُوْلَ اللهِ. قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَمَا ذَاكَ؟" قُلْتُ: يَا رَسُوْلَ اللهِ نَكُوْنُ عِنْدَكَ تُذَكِّرُنَا بِالنَّارِ وَالْجَنَّةِ كَأَنَّا رَأْيَ عَيْنٍ فَإِذَا خَرَجْنَا مِنْ عِنْدَكَ عَافَسْنَا الْأَزْوَاجَ وَالْأَوْلَادَ وَالضَّيْعَاتِ نَسِيْنَا كَثِيْرًا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَوْ تَدُوْمُوْنَ عَلَى مَا تَكُوْنُوْنَ عِنْدِيْ وَفِيْ الذِّكْرِ لَصَافَحَتْكُمُ الْمَلَائِكَةُ عَلَى فُرُشِكُمْ وَفِيْ طُرُقِكُمْ وَلَكِنْ يَا حَنْظَلَةُ سَاعَةً وَسَاعَةً "ثَلَاثَ مَرَّاتٍ". رَوَاهُ مُسْلِمٌ .

2268. (8) [2/701-దృఢం]

'హన్''జలహ్ బిన్ రుబయ్యి'య్ ఉసైదీ (ర) కథనం: అబూ బకర్ (ర) నన్ను కలిసారు. ఆయన నన్ను 'హన్''జలహ్ ఎలా ఉన్నావు అని అడిగారు. నేను, 'హన్''జలహ్ కాపట్యానికి గురయ్యాడు,' అని అన్నాను. అప్పు డతను, 'సుబ్‌హానల్లాహ్ ఎందుకిలా అంటు న్నావు?' అని అన్నారు. దానికి నేను ఇలా అన్నాను, 'మేము ప్రవక్త (స) వద్ద ఉన్నప్పుడు ప్రవక్త (స) మాకు హితబోధ చేసేవారు. స్వర్గ నరకాలను గురించి ప్రస్తా వించేవారు. ఆ సమయంలో మాకు స్వర్గనరకాలను చూస్తున్నట్లు అనిపించేది. ఆ తరువాత ప్రవక్త (స) దగ్గర నుండి లేచి వచ్చి భార్యాబిడ్డలతో కలసినప్పుడు పొలాలు, తోటల విషయాల్లో నిమగ్నులమయి చాలా విషయాలు మరచిపోతున్నాము.' అప్పుడు అబూ బకర్, 'అల్లాహ్ (త) సాక్షి! నా పరిస్థితి కూడా ఇదే,' అని అన్న తర్వాత, మేమిద్దరం ప్రవక్త (స) వద్దకు వెళ్ళాం. నేను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! 'హన్''జలహ్ కపటాచారి అయి పోయాడు,' అని అన్నాను. ప్రవక్త (స), 'ఏమ యింది?' అని అన్నారు. అప్పుడు నేను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము మీ దగ్గర ఉన్నప్పుడు స్వర్గనరకాల గురించి విన్నప్పుడు స్వర్గనరకాలను మా కళ్ళతో చూస్తాం. మీ దగ్గర నుండి తిరిగి వెళ్ళి భార్యా బిడ్డల్లో ప్రాపంచిక వ్యవహారాల్లో చిక్కుకుంటే, తమరి హిత బోధలు మరచి పోతున్నాం,' అని విన్నవించు కున్నాను. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు, 'ఎవరి చేతుల్లో నా ప్రాణం ఉందో ఆయన (త) సాక్షి! ఒకవేళ మీరు ఎల్లప్పుడూ నా వద్ద ఉన్న స్థితిలోనే ఉంటే, ఎల్లప్పుడూ దైవధ్యానంలో ఉంటే, ఖచ్చితంగా మీ పడకలపై, మీ మార్గాల్లో దైవదూతలు మిమ్మల్ని కరచాలనం చేస్తారు. కాని 'హన్''జలహ్ ఈ పరిస్థితి అప్పుడప్పుడూ

ఏర్పడు తుంది,' ఇలా ప్రవక్త (స) మూడు సార్లు అన్నారు.[23] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٢٦٩ - [ ٩ ] ( صحيح ) (٧٠٢/٢)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَلَا أُنَبِّئُكُمْ بِخَيْرِ أَعْمَالِكُمْ وَأَزْكَاهَا عِنْدَ مَلِيْكِكُمْ؟ وَأَرْفَعِهَا فِيْ دَرَجَاتِكُمْ؟ وَخَيْرٍ لَّكُمْ مِنْ إِنْفَاقِ الذَّهَبِ وَالْوَرِقِ؟ وَخَيْرٍ لَّكُمْ مِنْ أَنْ تَلْقَوْا عَدُوَّكُمْ فَتَضْرِبُوْا أَعْنَاقَهُمْ وَيَضْرِبُوْا أَعْنَاقَكُمْ؟ "قَالُوْا: بَلَى قَالَ: "ذِكْرُ اللهِ". رَوَاهُ مَالِكٌ وَأَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. إِلَّا أَنْ مَالِكًا وَقَفَهُ عَلَى أَبِيْ الدَّرْدَاءِ.

2269. (9) [2/702-దృఢం]

అబూ దర్‌దా (ర) కథనం: ప్రవక్త (స) ఒక సారి తన సహచరులకు హితబోధ చేస్తూ, 'మీ ఆచరణల్లోని ఒక ఆచరణ గురించి నేను మీకు తెలుపనా? అది మీ ఆచ రణ లన్నిటి కంటే శ్రేష్ఠమైనది. మీ ప్రభువు దృష్టిలో పరిశుద్ధ మైనది, మీ అంతస్తులో ఉన్న తమైనది. మీరు వెండి బంగా రాలు ఖర్చుపెట్టటం కన్నా శ్రేష్ఠమైనది. మీరు శత్రువులతో తలపడి మీరు వారి మెడలు నరక టం, వారు మీ మెడలు నరకటం కన్నా ఎంతో గొప్పది అని ప్రవచించారు.' అందుకు సహచరులు 'తప్పకుండా తెలియజేయండి,' అని అన్నారు. దానికి అతను(స), 'ఆ ఆచరణ అల్లాహ్ ను స్మరించటం,' అని అన్నారు.[24] (మాలిక్, అ'హ్మద్, తిర్మిజీ', ఇబ్నె మాజహ్,)

٢٢٧٠ - [ ١٠ ] ( صحيح ) (٧٠٢/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ قَالَ: جَاءَ أَعْرَابِيٌّ إِلَى النَّبِيِّ صلى الله عليه و سلم فَقَالَ: أَيُّ النَّاسِ خَيْرٌ؟ فَقَالَ: "طُوْبَى لِمَنْ طَالَ عُمْرُهُ وَحَسُنَ عَمَلُهُ". قَالَ: يَا رَسُوْلَ اللهِ أَيُّ الْأَعْمَالِ أَفْضَلُ؟ قَالَ: "اَنْ تُفَارِقَ الدُّنْيَا وَلِسَانُكَ رَطْبٌ مِّنْ ذِكْرِ اللهِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ.

2270. (10) [2/702-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక బదూ' వచ్చి, 'అందరికంటే ఉత్తములు ఎవరు?' అని ప్రశ్నించాడు. ప్రవక్త (స), 'అధిక ఆయుష్షు లభించి, సత్కర్మలు చేసేవాడికి శుభవార్త, మేలు ఉన్నాయి,' అని అన్నారు. మళ్ళీ ఆ వ్యక్తి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! అన్నిటి కంటే ఉత్తమమైన ఆచరణ ఏది?' అని ప్రశ్నించాడు. ప్రవక్త (స), 'ఎల్లప్పుడూ అల్లాహ్(త) స్మరణ చేస్తున్న నోటితో మరణిం చటం. అంటే ఎల్లప్పుడూ మరణించేవరకు అల్లాహ్ (త) స్మరణలో నిమగ్నులమై ఉండాలి. ఎప్పుడూ అల్లాహ్ (త) ధ్యానాన్ని మరువరాదు. ఇటువంటి అల్లాహ్ స్మరణ అన్నిటి కంటే ఉత్తమమైన ఆచరణ,' అని అన్నారు. (అ'హ్మద్, తిర్మిజి')

٢٢٧١ - [ ١١ ] ( لم تتم دراسته ) (٧٠٢/٢)

وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا مَرَرْتُمْ بِرِيَاضِ الْجَنَّةِ فَارْتَعُوْا". قَالُوْا: وَمَا رِيَاضُ الْجَنَّةِ؟ قَالَ: "حِلَقُ الذِّكْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2271. (11) [2/702-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స), "స్వర్గవనాలలో సంచరించినపుడు పళ్ళు ఫలాలను ఆరగించండి," అని అన్నారు. అనుచరులు, 'స్వర్గవనాలు అంటే ఏమిటి?' అని విన్నవించుకున్నారు. ప్రవక్త(స), 'అల్లాహ్ స్మరణ, ధ్యాన సభలు,' అని సమాధానం ఇచ్చారు.[25] (తిర్మిజి')

---

23) వివరణ-2268: దైవస్మరణ వల్ల హృదయంలో ఒక వెలుగు జనిస్తుంది. దానివల్ల దివ్యదృష్టి జనిస్తుంది. అయితే ఇలా ఎల్లప్పుడూ జరగదు. అప్పుడప్పుడూ ఇలా సంభవిస్తుంది. చివరికి ప్రవక్తలకు కూడా. షేఖ్ స'అదీ ఇలా పేర్కొన్నారు: ఒక వ్యక్తి యాఖూబ్ (అ)ను, 'తమరు ఈజిప్టులో ఉన్న యూసుఫ్ సువాసనను పసిగట్టారు. కాని, కన్‌ఆన్‌లో చీకటిలో, బావిలో పడివున్న యూసుఫ్‌ను పసిగట్ట లేకపోయారు?' అని ప్రశ్నించాడు. దానికి యాఖూబ్ (అ), 'మన పరిస్థితులన్నీ అల్లాహ్(త) చేతుల్లో ఉన్నాయి. ఇవి పిడుగు వంటివి. ఇవన్నీ దైవ అనుజ్ఞతో జరుగుతాయి. మళ్ళీ వెంటనే అదృశ్యం అవు తాయి. అల్లాహ్ ఆదేశంపై ఒక్కోసారి మనం దైవ సింహాసన వార్తలు తెలుసుకుంటాము. ఒక్కోసారి మన వెనుక ఏముందో కూడా మనకు తెలియదు,' అని సమాధానం ఇచ్చారు.

24) వివరణ-2269: అంటే దైవధ్యానం ఆచరణలన్నిటి కంటేఉత్తమమైనది. చివరికి జిహాద్‌కంటే కూడా గొప్పది.

25) వివరణ-2271: అంటే మీరు స్వర్గవనాల్లో, స్వర్గ పైరుల్లో సంచరించే తనివితీరా దైవస్మరణ సభలు, సమావేశాలు. వీటిలో అనేకమంది కూర్చొని దైవ స్మరణలో నిమగ్నమై ఉంటారు. ఇటువంటి పరిశుద్ధ సభలలో వెళితే వారితో పాటు కూర్చొని దైవస్మరణలో పాల్గొనండి. ఈ దైవస్మరణ స్వర్గ ప్రవేశానికి, దాని సుఖ సంతోషాలను అనుభవించటానికి కారణమవు తుంది.

٢٢٧٢ - [ ١٢ ] ( صحيح ) (٧٠٢/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَعَدَ مَقْعَدًا لَمْ يَذْكُرِ اللهَ فِيْهِ كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ وَمَنِ اضْطَجَعَ مَضْجَعًا لَا يَذْكُرُ اللهَ فِيْهِ كَانَ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ .

2272. (12) [2/702-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ఒకచోట కూర్చుని అక్కడ అల్లాహ్ (త) స్మరణ చేయ కుంటే, తీర్పుదినం నాడు అతన్ని విచారించడం, శిక్షించడం జరుగుతుంది. అదేవిధంగా ఎక్కడైనా ఒకచోట పరుండి అల్లాహ్ (త) స్మరణ చేయకుంటే తీర్పుదినంనాడు అతన్ని విచారించడం,శిక్షించడం జరుగుతుంది.[26] (అబూ దావూద్)

٢٢٧٣ - [ ١٣ ] ( صحيح ) (٧٠٣/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ قَوْمٍ يَقُوْمُوْنَ مِنْ مَجْلِسٍ لَا يَذْكُرُوْنَ اللهَ فِيْهِ إِلَّا قَامُوْا عَنْ مِّثْلِ جِيْفَةِ حِمَارٍ وَكَانَ عَلَيْهِمْ حَسْرَةً". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

2273. (13) [2/703-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''కొంతమంది ప్రజలు ఒకచోట కూర్చుని, అక్కడ అల్లాహ్ (త) స్మరణ చేయకుండా లేచి నిలబడితే వారి ఉపమానం మరణించిన గాడిద శవం వంటిది. వారిని గురించి చింతించవలసి ఉంటుంది.''[27] (అబూ దావూద్)

٢٢٧٤ - [ ١٤ ] ( صحيح ) (٧٠٣/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا جَلَسَ قَوْمٌ مَجْلِسًا لَمْ يَذْكُرُوْا اللهَ فِيْهِ وَلَمْ يُصَلُّوْا عَلَى نَبِيِّهِمْ إِلَّا كَانَ عَلَيْهِمْ تِرَةً فَإِنْ شَاءَ عَذَّبَهُمْ وَإِنْ شَاءَ غَفَرَ لَهُمْ". رَوَاهُ التِّرْمِذِيُّ.

---

26) వివరణ-2272: ఏదైనా సమావేశంలో కూర్చొని, అల్లాహ్ (త)ను ప్రార్థించకుంటే, ఎక్కడైనా పరుండి అల్లాహ్(త)ను స్మరించకుంటే తీర్పుదినం నాడు తీవ్ర నష్టానికి గురవుతాడు. అందువల్ల కూర్చున్నా, లేచినా, పడుకున్నా అల్లాహ్(త)ను స్మరించాలి. సమావేశాల్లో, పడుకునేటప్పుడు పఠించేదు'ఆ ముందుపేర్కొన బడింది.

27) వివరణ-2273: అంటే ఏ సమావేశంలో దైవస్మరణ చేయ బడదో, ఆ సమావేశం మరణించిన గాడిద శవం వంటిది. ప్రజలు అక్కడి నుండి లేచి వెళితే గాడిద శవాన్ని తిని లేచారు. తీర్పుదినం నాడు ఈ సమావేశం ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది.

2274. (14) [2/703-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ఒకచోట కూర్చుని, అక్కడ అల్లాహ్(త) ను స్మరించ కుండా, ప్రవక్తపై దరూద్ పఠించకుండా ఉంటే ఆ సభ ప్రాణాంతకంగా తయారవుతుంది. అల్లాహ్(త) కోరితే వారిని శిక్షించవచ్చు. లేదా క్షమించవచ్చు. (తిర్మిజి')

٢٢٧٥ - [ ١٥ ] ( لم تتم دراسته ) (٧٠٣/٢)

وَعَنْ أُمِّ حَبِيْبَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "كُلُّ كَلَامِ ابْنِ آدَمَ عَلَيْهِ لَا لَهُ إِلَّا أَمْرٌ بِمَعْرُوْفٍ أَوْ نَهْيٌ عَنْ مُنْكَرٍ أَوْ ذِكْرُ اللهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ .

2275. (15) [2/703-అపరిశోధితం]

ఉమ్మె 'హబీబహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మానవుని ప్రతి పలుకు అతన్ని శిక్షకు, నష్టానికి గురి చేస్తుంది. లాభం చేకూర్చేది కాదు. కాని అతని, మంచిని ఆదేశించడం, చెడు నుండి వారించడం, అల్లాహ్(త) స్మరణ చేయడం ప్రాణాంతకంగా మారదు. పైగా అతనికి లాభం చేకూర్చేదిగా పరిణమిస్తుంది. (తిర్మిజి' / ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

٢٢٧٦ - [ ١٦ ] ( لم تتم دراسته ) (٧٠٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُكْثِرُوْا الْكَلَامَ بِغَيْرِ ذِكْرِ اللهِ فَإِنَّ كَثْرَةَ الْكَلَامِ بِغَيْرِ ذِكْرِ اللهِ قَسْوَةٌ لِّلْقَلْبِ. وَإِنَّ أَبْعَدَ النَّاسِ مِنَ اللهِ الْقَلْبُ الْقَاسِيْ" . رَوَاهُ التِّرْمِذِيُّ .

2276. (16) [2/703-అపరిశోధితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''అల్లాహ్ (త) స్మరణ తప్ప అధికంగా మాట్లాడకండి. ఎందుకంటే అల్లాహ్ స్మరణ లేకుండా అధికంగా మాట్లాడితే హృదయం కఠినంగా తయారవుతుంది. హృదయ కాఠిన్యుడు అల్లాహ్ (త) కారుణ్యానికి చాలా దూరంగా ఉంటాడు.[28] (తిర్మిజి')

٢٢٧٧ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٧٠٣/٢)

وَعَنْ ثَوْبَانَ قَالَ: لَمَّا نَزَلَتْ(وَالَّذِيْنَ يَكْنِزُوْنَ الذَّهَبَ وَالْفِضَّةَ، ٩: ٣٤). كُنَّا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ بَعْضِ أَسْفَارِهِ

---

28) వివరణ-2276: అనవసరమైన వృథా కార్యకలాపాల వల్ల హృదయం ఏమరుపాటుకు గురవుతుంది. హృదయ వెలుగు నశిస్తుంది. ఫలితంగా అల్లాహ్(త)కు దూరమవుతాడు.

فَقَالَ بَعْضُ أَصْحَابِهِ: نَزَلَتْ فِيْ الذَّهَبِ وَالْفِضَّةِ لَوْ عَلِمْنَا أَيُّ الْمَالِ خَيْرٌ فَنَتَّخِذَهُ؟ فَقَالَ: "أَفْضَلُهُ لِسَانٌ ذَاكِرٌ وَقَلْبٌ شَاكِرٌ وَزَوْجَةٌ مُؤْمِنَةٌ تُعِيْنُهُ عَلَى إِيْمَانِهِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

2277. (17) [2/703-అపరిశోధితం]

సౌ'బాన్ (ర) కథనం: *''వల్లజీ'న యక్ నిజూ'న 'దహబ వల్ ఫి'ద్దత''* (అత్-తౌబహ్, **9:34**) ఆయత్ అవత రించబడి నప్పుడు మేము ప్రవక్త (స) వెంట ప్రయాణంలో ఉన్నాము. అయితే కొందరు అనుచరులు, ''ఈ ఆయత్ వెండి బంగారాల గురించి అవతరించబడిందని, ఒకవేళ మాకు ఎటువంటి ధనసంపదలు ఉత్తమమైనవో తెలిస్తే, వాటినే కూడబెట్టు కుంటాం,'' అని అన్నారు. అది విని దైవప్రవక్త (స), ''అన్నిటి కంటే ఉత్తమమైన ధనం అల్లాహ్ (త) స్మరణ చేసేనోరు, కృతజ్ఞతా భావంగల హృదయం, విశ్వాస విషయాల్లో భర్తకు సహాయపడే విశ్వాస సతీమణి,'' అని ప్రవచించారు. (అ'హ్మద్, తిర్మిజి', ఇబ్నె మాజహ్)

అంటే ఈ మూడు ఉత్తమమైన ధనసంపదలు.

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٢٧٨ - [ ١٨ ] ( صحيح ) (٢/٧٠٤)

عَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: خَرَجَ مُعَاوِيَةُ عَلَى حَلْقَةٍ فِيْ الْمَسْجِدِ فَقَالَ: مَا أَجْلَسَكُمْ؟ قَالُوْا: جَلَسْنَا نَذْكُرُ اللهَ قَالَ: آللهِ مَا أَجْلَسَكُمْ إِلَّا ذَلِكَ؟ قَالُوْا: آللهِ مَا أَجْلَسَنَا غَيْرُهُ. قَالَ: أَمَا إِنِّيْ لَمْ أَسْتَحْلِفْكُمْ تُهْمَةً لَّكُمْ وَمَا كَانَ أَحَدٌ بِمَنْزِلَتِيْ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَقَلَّ عَنْهُ حَدِيْثًا مِّنِّيْ وَإِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم خَرَجَ عَلَى حَلْقَةٍ مِّنْ أَصْحَابِهِ. فَقَالَ: "مَا أَجْلَسَكُمْ هَاهُنَا؟" قَالُوْا: جَلَسْنَا نَذْكُرُ اللهَ وَنَحْمَدُهُ عَلَى مَا هَدَانَا لِلْإِسْلَامِ وَمَنَّ بِهِ عَلَيْنَا قَالَ: "آاللهِ مَا أَجْلَسَكُمْ إِلَّا ذَلِكَ؟ قَالُوْا: آ اللهِ مَا أَجْلَسَنَا إِلَّا ذَلِكَ قَالَ: "أَمَا إِنِّيْ لَمْ أَسْتَحْلِفْكُمْ تُهْمَةً لَّكُمْ وَلَكِنَّهُ أَتَانِيْ جِبْرِيْلُ فَأَخْبَرَنِيْ أَنَّ اللهَ عَزَّ وَجَلَّ يُبَاهِيْ بِكُمُ الْمَلَائِكَةَ". رَوَاهُ مُسْلِمٌ.

2278. (18) [2/704-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ఒకరోజు ము'ఆవియహ్ (ర) ఒక మస్జిద్‌లోనికి వెళ్ళారు. అక్కడ కొంత మంది సమావేశమై ఉండటం చూసి, 'మీరెందుకు కూర్చున్నారు?' అని అడిగారు. 'అల్లాహ్ (త) స్మరణ కోసం సమావేశమయ్యాం,' అని అన్నారు వారు. 'అల్లాహ్ (త) సాక్షిగా చెప్పండి. మీరు సమావేశమయింది అందుకోస మేనా?' అని అడిగారు అతను. అందుకు వారు 'ఔను, దాని కోసమే మేము సమావేశమయింది,' అని అన్నారు. అప్పుడు ము'ఆవియహ్ ఇలా అన్నారు: 'నేను మీచేత ప్రమాణం చేయించానంటే, అది మీరు అసత్యం చెబుతున్నారన్న అనుమానంతో కాదు. దైవప్రవక్త (స)కు నాకంటే ఎక్కువ సన్నిహితంగా ఉండి, నాకన్నా తక్కువ 'హదీసు'లు వివరించిన వారు ఎవరూ లేరు. (వినండి) ఒక సారి దైవప్రవక్త (స) కూడా తన సహచరులు కొంత మంది ఇలాగే సమా వేశమై ఉంటే వారి దగ్గరకు వచ్చి, ''మీరు దేన్ని గురించి కూర్చున్నారు?'' అని అడిగారు. దానికి సహచరులు, ''అల్లాహ్ (త) ను స్మరించటానికి, ఆయన మాకు ఇస్లామ్ మార్గం చూపి మాకు మహో పకారం చేసినందుకు మేమాయన్ని స్తుతిస్తున్నాం,'' అని సమాధాన మిచ్చారు. దైవప్రవక్త (స) ''అల్లాహ్ (త) సాక్షిగా చెప్పండి. అందు కోసమేనా మీరు సమావేశ మయింది?'' అని మళ్ళీ అడిగారు. దానికి వారు ''అల్లాహ్ సాక్షి! అందుకోసమే సమావేశ మయ్యాం'' అని చెప్పారు. అప్పుడతను (స) ఇలా అన్నారు: ''నేను మీ చేత ప్రమాణం చేయించానంటే, మీరు అబద్ధం చెబుతున్నారన్న అనుమానంతో కాదు, జిబ్రీల్ వచ్చి నాతో చెప్పారు, 'అల్లాహ్(త) మీ గురించి తన దూతల ముందు గొప్పగా చెప్పుకుంటున్నాడు,' '' అని అన్నారు.[29] (ముస్లిమ్)

٢٢٧٩ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٢/٧٠٤)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ: أَنَّ رَجُلًا قَالَ: يَا رَسُوْلَ اللهِ إِنَّ شَرَائِعَ الْإِسْلَامِ قَدْ كَثُرَتْ عَلَيَّ فَأَخْبِرْنِيْ بِشَيْءٍ أَتَشَبَّثُ بِهِ قَالَ: "لَا يَزَالُ لِسَانُكَ رَطْبًا بِذِكْرِ اللهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2279. (19) [2/704-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (ర) కథనం: దైవప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, ''దైవప్రవక్తా! ఇస్లామ్ ఆదేశాలు నాకు చాలా ఎక్కువగా అనిపిస్తాయి. కనుక నేను

---

29) వివరణ-2278: అంటే అల్లాహ్ (త) దైవదూతల నుద్దేశించి, ''ఓదైవదూతలారా! వీరిగురించేకదా! మీరు, 'వీరు ప్రపంచంలో కల్లోలాలు సృష్టిస్తారు, నన్ను స్మరించ రని అన్నారు. ' మీరేచూడండి వారు ప్రపంచంలో నన్ను చూడకుండానే నన్ను స్మరిస్తున్నారు,'' అని అంటాడు.

స్థిరంగా ఆచరించదగిన ఆచరణ ఒకటి నాకు తెలపండి,'' అని కోరాడు. ప్రవక్త (స), ''నీ నాలుకను ఎల్లప్పుడూ అల్లాహ్‌ (త) స్మరణలో లీనమై ఉండేటట్లు చూసుకో,'' అని ఉపదేశించారు. (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్‌)

٢٢٨٠ - [ ٢٠ ] ( لم تتم دراسته ) (٧٠٤/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم سُئِلَ: أَيُّ الْعِبَادِ أَفْضَلُ وَأَرْفَعُ دَرَجَةً عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ؟ قَالَ: "الذَّاكِرُوْنَ اللهَ كَثِيْرًا وَالذَّاكِرَاتُ". قِيْلَ: يَا رَسُوْلَ اللهِ وَمِنَ الْغَازِيْ فِيْ سَبِيْلِ اللهِ؟ قَالَ: "لَوْ ضَرَبَ بِسَيْفِهِ فِيْ الْكُفَّارِ وَالْمُشْرِكِيْنَ حَتَّى يَنْكَسِرَ وَيَخْتَضِبَ دَمًا. فَإِنَّ الذَّاكِرَ لِلّٰهِ أَفْضَلُ مِنْهُ دَرَجَةً". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2280. (20) [2/704-అపరిశోధితం]

అబూ స'యీద్‌ (ర) కథనం: ప్రవక్త (స)ను, 'తీర్పు దినం నాడు ఎవరి స్థానం అందరికంటే ఉన్నతంగా ఉంటుంది?' అని ప్రశ్నించడం జరిగింది. ప్రవక్త (స), 'అల్లాహ్‌ (త)ను స్మరించే స్త్రీ పురుషులు,' అని అన్నారు. ఆ తరువాత మళ్ళీ, 'అల్లాహ్‌(త) స్మరణ చేసేవారు అల్లాహ్‌(త) మార్గంలో జిహాద్‌ చేసేవారికంటే ఉత్తములా?' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స), 'ఒకవేళ తన కరవాలంతో అవిశ్వాసులతో, విగ్రహారాధకులతో యుద్ధం చేసి చివరికి అతని కరవాలం విరిగిపోయి, తాను కూడా రక్తసిక్తం అయిన, అంటే అమరగతి పొందిన ముజాహిద్‌ కంటే అల్లాహ్‌ (త) స్మరణ చేసేవారు ఉత్తములు,' అని అన్నారు. (అ'హ్మద్‌, తిర్మిజి'/ ప్రామాణికం, ఏకోల్లేఖనం)

٢٢٨١ - [ ٢١ ] ( لم تتم دراسته ) (٧٠٥/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلشَّيْطَانُ جَاثِمٌ عَلَى قَلْبِ ابْنِ آدَمَ. فَإِذَا ذَكَرَ اللهَ خَنَسَ وَإِذَا غَفَلَ وَسْوَسَ". رَوَاهُ الْبُخَارِيُّ تَعْلِيْقًا.

2281. (21) [2/705-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''షై'తాన్‌ మానవుని హృదయానికి అతుక్కుని ఆక్రమించుకుని కూర్చొని ఉంటాడు. అతడు అల్లాహ్‌ (త) స్మరణ చేసినపుడు వెనక్కి తగ్గుతాడు. మళ్ళీ ఏమరుపాటుకు గురైన వెంటనే మనసులో దురాలోచనలు రేకెత్తిస్తాడు.

బు'ఖారీ దీన్ని ఎటువంటి ఆధారాలు లేకుండా ఉల్లేఖించారు.

٢٢٨٢ - [ ٢٢ ] ( لم تتم دراسته ) (٧٠٥/٢)

وَعَنْ مَالِكٍ قَالَ: بَلَغَنِيْ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ: "ذَاكِرُ اللهِ فِيْ الْغَافِلِيْنَ كَالْمُقَاتِلِ خَلْفَ الْفَارِّيْنَ وَذَاكِرُ اللهِ فِيْ الْغَافِلِيْنَ كَغُصْنٍ أَخْضَرَ فِيْ شَجَرٍ يَابِسٍ".

2282. (22) [2/705-అపరిశోధితం]

ఇమామ్‌ మాలిక్‌ (ర) కథనం: నాకు ఇలా తెలిసింది, ''ప్రవక్త (స) ఇలా ప్రవచించేవారు, 'అశ్రద్ధ, ఏమరుపాటుకు గురైనవారిలో, అల్లాహ్‌(త) ధ్యానం చేసేవాడు అల్లాహ్‌ (త) మార్గంలో పోరాడుతూ అందరూ పారిపోయినా తానొక్కడే స్థిరంగా ఉండి పోరాడే ముజాహిద్‌ వంటివాడు. అదేవిధంగా శ్రద్ధలేని వారిలో అల్లాహ్‌ (త) స్మరణ చేసేవారికి చాలా ప్రాధాన్యత ఉంది. ఏమరుపాటుకు గురైనవారిలో అల్లాహ్‌ (త) స్మరణ చేసేవారు ఎండిన చెట్టుకు పచ్చ కొమ్మ వంటి వాడు.''

٢٢٨٣ - [ ٢٣ ] ( لم تتم دراسته ) (٧٠٥/٢)

وَفِيْ رِوَايَةٍ: "مِثْلَ الشَّجَرَةِ الْخَضْرَاءِ فِيْ وَسَطِ الشَّجَرِوَذَاكِرُ اللهَ فِيْ الْغَافِلِيْنَ مِثْلَ مِصْبَاحٍ فِيْ بَيْتٍ مُظْلِمٍ وَذَاكِرُ اللهَ فِيْ الْغَافِلِيْنَ يُرِيْهِ اللهُ مَقْعَدَهُ مِنَ الْجَنَّةِ وَهُوَ حَيٌّ وَذَاكِرُاللهَ فِيْ الْغَافِلِيْنَ يُغْفَرُ لَهُ بِعَدَدِ كُلِّ فَصِيْحٍ وَأَعْجَمَ". وَالْفَصِيْحُ: بَنُوْ آدَمَ وَالْأَعْجَمُ: اَلْبَهَائِمُ. رَوَاهُ رَزِيْنٌ .

2283. (23) [2/705-అపరిశోధితం]

కొన్ని ఉల్లేఖనాల్లో ఇలా ఉంది, ''అల్లాహ్‌(త) స్మరణ చేసే వాడు ఎండిన చెట్లలో పచ్చని చెట్టువంటివాడు. ఏమరు పాటుకు గురైన వారిలో అల్లాహ్‌(త) స్మరణ చేసేవారు చీకటి గదిలో దీపం వంటివారు. ఏమరు పాటుకు గురైనవారిలో అల్లాహ్‌(త) ధ్యానం చేసేవారికి అల్లాహ్‌ (త) ప్రాపంచిక జీవితంలోనే స్వర్గంలోని అతని నివాసాన్ని చూపెడతాడు. ఏమరుపాటుకు గురైన వారిలో అల్లాహ్‌(త) స్మరణ చేసే వారిని క్షమించుతాడు. ఇంకా అతని పాపాలను మానవులు మరియు జంతు వుల సంఖ్యకు సమానంగా ఉన్నా క్షమించు తాడు. అంటే ప్రపంచంలోని మానవులు, జంతువుల సంఖ్యకు సమానంగా అతడి పాపాలు ఉన్నా క్షమించ బడతాయి. (ర'జీన్‌)

అంటే పాపాలు ఎన్నిఉన్నా క్షమించబడతాయి.

ఫసీ'హున్‌ అంటే మానవులు, అ'అజమ్‌ అంటే జంతువులు.

٢٢٨٤ - [ ٢٤ ] ( لم تتم دراسته ) (٧٠٥/٢)

وَعَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: مَا عَمِلَ الْعَبْدُ عَمَلًا أَنْجَى لَهُ مِنْ عَذَابِ اللهِ مِنْ ذِكْرِ اللهِ. رَوَاهُ مَالِكٌ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

2284. (24) [2/705-అపరిశోధితం]

ము'ఆజ్' బిన్ జబల్ (ర) "దాసుడు చేసే ఆచరణల్లో అల్లాహ్ (త) ధ్యానం తప్ప ఉత్తమమైనదీ, అల్లాహ్ (త) శిక్ష నుంచి రక్షించేదీ మరేదీ లేదు,' అని అనే వారు. (మాలిక్, తిర్మిజి', ఇబ్నె మాజహ్)

అంటే అల్లాహ్(త) ధ్యానం ఆచరణలన్నిటిలో ఉత్తమమైనదీ, అల్లాహ్ శిక్ష నుండి రక్షించేదీనూ.

٢٢٨٥ - [ ٢٥ ] ( صحيح ) (٧٠٥/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ تَعَالى يَقُوْلُ: أَنَا مَعَ عَبْدِيْ إِذَا ذَكَرَنِيْ وَتَحَرَّكَتْ بِيْ شَفَتَاهُ". رَوَاهُ الْبُخَارِيُّ.

2285. (25) [2/705-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త ప్రవచనం, అల్లాహ్(త) ఆదేశం, "నా దాసుడు నన్ను స్మరించినపుడు, నా ధ్యానంలో అతని పెదాలు కదులుతున్నప్పుడు నేను అతనితో ఉంటాను." (బు'ఖారీ)

٢٢٨٦ - [ ٢٦ ] ( لم تتم دراسته ) (٧٠٥/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم أَنَّهُ كَانَ يَقُوْلُ: "لِكُلِّ شَيْءٍ صَقَالَةٌ وَصَقَالَةُ الْقُلُوْبِ ذِكْرُ اللهِ وَمَا مِنْ شَيْءٍ أَنْجَى مِنْ عَذَابِ اللهِ مِنْ ذِكْرِ اللهِ". قَالُوْا: وَلَا الْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ؟ قَالَ: "وَلَا أَنْ يَّضْرِبَ بِسَيْفِهِ حَتَّى يَنْقَطِعَ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2286. (26) [2/705-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) , "ప్రతి వస్తువుకు పరిశుద్ధత, పరిశుభ్రత ఉంది. హృదయ పరిశుభ్రత అల్లాహ్(త) స్మరణలో ఉంది . అల్లాహ్ (త) శిక్ష నుండి రక్షించుకొనటానికి, అల్లాహ్ (త) స్మరణ కంటే ఉత్తమమైంది మరొకటి లేదు," అని అన్నారు. అక్కడ ఉన్నవారు, "అల్లాహ్ (త) మార్గంలో జిహాద్ చేయడం కూడా కాదా?" అని విన్నవించుకున్నారు. ప్రవక్త (స),కాదు "ఒకవేళ జిహాద్ చేసేవాడి కరవాలం జిహాద్ చేస్తూ విరిగిపోయినా, దైవస్మరణ కంటే గొప్పది కాజాలదు," అని అన్నారు.[30] (బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

=====

## ٢- بَابُ أَسْمَاءِ اللهِ تَعَالى

## 2. అల్లాహ్ (త) ఉత్తమ పేర్లు

అల్లాహ్ (త) యొక్క ప్రధానమైన పేరు అల్లాహ్. మిగతా వన్నీ గుణగణాల ఆధారంగా ఉన్న పేర్లే. అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో ఇలా ఆదేశించాడు, వారితో ఇలా అను, "...మీరు ఆయనను, అల్లాహ్! అని పిలవండి, లేదా అనంత కరుణామయుడు (అర్ర'హ్మాన్)! అని పిలువండి, మీరు ఆయనను ఏ పేరుతోనైనా పిలవండి, ఆయనకున్న పేర్లన్నీ అత్యుత్తమమైనవే..." (బనీ ఇస్రాయీల్, **17:110**)

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٢٨٧ - [ ١ ] ( متفق عليه ) (٧٠٧/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ لِلّٰهِ تَعَالى تِسْعَةً وَّتِسْعِيْنَ اِسْمًا مِائَةً إِلَّا وَاحِدَة، مَنْ أَحْصَاهَا دَخَلَ الْجَنَّةَ". وَفِيْ رِوَايَةٍ: "وَهُوَ وِتْرٌ يُحِبُّ الْوِتْرَ".

2287. (1) [2/707-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్(త)కు 99 పేర్లు ఉన్నాయి. అంటే 100కి 1 తక్కువ. వీటిని కంఠస్తం చేసి స్మరించే వ్యక్తి స్వర్గంలో ప్రవేశిస్తాడు. మరో ఉల్లేఖనలో ఇలా ఉంది, "అల్లాహ్ (త) ఒక్కడు. ఆయనకు జతగాడు ఎవడూ లేడు. ఆయన బేసి సంఖ్యనే ఇష్టపడతాడు." (బు'ఖారీ, ముస్లిమ్)

### రెండవ విభాగం اَلْفَصْلُ الثاني

٢٢٨٨ - [ ٢ ] ( ضعيف ) (٧٠٧/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ لِلّٰهِ تَعَالى تِسْعَةً وَّتِسْعِيْنَ اِسْمًا مَنْ أَحْصَاهَا دَخَلَ الْجَنَّةَ. هُوَ اللهُ الَّذِيْ لَا إِلَهَ هُوَ، الرَّحْمنُ، الرَّحِيْمُ، الْمَلِكُ، الْقُدُّوسُ، السَّلَامُ، الْمُؤْمِنُ، الْمُهَيْمِنُ، الْعَزِيْزُ،الْجَبَّارُ، الْمُتَكَبِّرُ، الْخَالِقُ، الْبَارِئُ، الْمُصَوِّرُ، الْغَفَّارُ، الْقَهَّارُ، الْوَهَّابُ، الرَّزَّاقُ،

---

30) వివరణ-2286: అంటే దైవధ్యానం వల్ల హృదయం పరి శుద్ధత పొందుతుంది. ఇంకా ఈ దైవస్మరణే దైవశిక్ష నుండి కూడా రక్షిస్తుంది. ఇంకా ఈ దైవస్మరణే దైవమార్గంలో జిహాద్ కంటే కూడా చాలా గొప్పది.